
శ్రీ శంకరాచార్య విరచిత

అచ్యుతాష్టకమ్ - భావార్థముతో.



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

శ్రీ కృష్ణుల వారి రూపు

(మడికి సింగనామాత్యుడు తన (ద్విపద పద్యములు) జానపద సాహిత్యంలో శ్రీ కృష్ణుల వారి రూపు ఎంత మధురంగా వర్ణించారో చూడండి)

నల్లని మేనున్నతమయిన యురము
దెల్లదంబుల మించు తెలు గన్నుగ వయు
నెరిజడ చొళ్ళెము నిటల రేఖయును
జిరునవ్వు మోమును జేత వేణువును
పాయక జిగి మించు పసిడి చేలయును
దలబురి పెనవు కదంబ మంజరియు
ధళధళ వెలిగెడు దంతధీధితియు
గలరూపు మోమున గట్టినట్లుండు

(అలాగే తన అన్న బలరామునితో కలిసి కంసుడి కొలువులోకి వెళ్ళిన రీతి ఎంత రమ్యంగా చెప్పారో చూడండి)

కరి మదరక్త పంకములచే మేన
దొరగెడు ఘర్మ బిందువులును నరయ
హరి మేను చిత్రవనాంబుద మనగ
నరుదార జూపట్టె నందంద చూడ
గజదంతములు దాను కామపాలుండు
భుజశిఖరంబుల బోలు వొంద దాల్చి
దారుణతర దండధరయుగ్మమనగ
గౌరత మల్లరంగము సొచ్చి నిలువ
గోరి మల్లులకెల్ల కులిశమై, ప్రజకు
ధారుణి నాథుడై, తల్లి దండ్రులకు
బసి బాలుడై యొప్పు, పంకజాక్షులకు
నసమాస్త్రుడై, వల్లవాళికి నెల్ల
బరమాప్తుడై, యతిప్రతతికి నెల్ల
బరతత్త్వ మూర్తియై, బంధు సంతతికి
దైవమై, రౌహిణీతనయుడు దాను
నావిష్ణుదరుదెంచె నందరుజూడ.

– – – = – – –

శ్రీ శంకరాచార్య విరచిత

అచ్యుతాష్టకమ్



01. అచ్యుతం కేశవం రామనారాయణం
కృష్ణదామోదరం వాసుదేవం హరిమ్।
శ్రీధరం మాధవం గోపికా వల్లభం
జానకీనాయకం రామచంద్రం భజే॥

నాశనము లేనివాడు, మంచిజుట్టు కలవాడు, యోగులను ఆనందింప చేయువాడు, సముద్రముపై పవళించినవాడు, నల్లని వాడు, వనమాలను ధరించినవాడు, వసుదేవుని పుత్రుడు, హరి, లక్ష్మీధరుడు, మాధవుడు, గోపికావల్లభుడు, జానకీ వల్లభుడైన రామచంద్రుని సేవించు చున్నాను.

02. అచ్యుతం కేశవం సత్యభామాధవం
మాధవం శ్రీధరం రాధికా రాధితమ్।
ఇందిరామందిరం చేతసా సుందరం
దేవకీనందనం నందజం సందధే॥

నాశనములేనివాడు, అందమైన జుట్టు కలవాడు, సత్యభామాపతి, మాధవుడు, శ్రీధరుడు, రాధికచే పూజింపబడినవాడు, లక్ష్మీదేవికి నివాసమైనవాడు, మంచి మనస్సుతో సుందరమైన వాడు, దేవకీపుత్రుడు,ఆనందం కల్గించువాడు అగు దేవదేవుని సేవించుచున్నాను.

03. విష్ణవే జిష్ణవే శంఖినే చక్రిణే
రుక్మిణీ రాగిణే జానకీ జానయే।

వల్లవీ వల్లభాయార్చితా యాత్మనే
కంస విధ్వంసినే వంశినే తే నమః॥

అంతటా వ్యాపించిన వాడవు, ఎల్లప్పుడు జయించువాడవు, శంఖచక్రములు ధరించినవాడవు, రుక్మిణీ ప్రియుడైన కృష్ణుడవు, సీతాపతియైన రాముడవు, గోపికావల్లభుడవు, పూజింపబడువాడవు, పరమాత్మయైనవాడవు, కంస సంహారకుడవు, వేణువును ధరించినవాడవు అగు నీకు నమస్కారము.

04. కృష్ణ! గోవింద! హే రామ! నారాయణ!
శ్రీపతే! వాసుదేవాజిత! శ్రీనిధే।
అచ్యుతానంత! హే మాధవాధోక్షజ!
ద్వారకానాయక! ద్రౌపదీరక్షక!॥

ఓ కృష్ణా! గోవిందా! రామా! నారాయణా! శ్రీపతీ! వాసుదేవా! అపజయం లేనివాడా! శ్రీనిధీ! అచ్యుతా! అనంతా! మాధవా! అధోక్షజా!, ద్వారకానాయకా! ద్రౌపదీమానరక్షకా! నీకు నమస్కారము.

05. రాక్షస క్షోభితః సీతయా శోభితో
దండకారణ్యభూ పుణ్యతాకారణః।
లక్ష్మణే నాన్వితో వానరైః సేవితో
ఽ(అ)గస్త్య సంపూజితో రాఘవః పాతు మామ్॥

రాక్షసులను సంహరించినవాడు, సీతతో శోభించినవాడు, దండకారణ్య భూమిని పవిత్రం జేసినవాడు, లక్ష్మణునితో కలసినవాడు, వానరులచే సేవింపబడినవాడు, అగస్త్య మహర్షిచే పూజింప బడినవాడు అగు రాముడు నన్ను రక్షించుగాక.

06. ధేనుకారిష్టహా నిష్టకృత్ ద్వేషిణాం
కేశిహా కంస హృద్వంశికా వాదకః।
పూతనా కోపకః సూరజా ఖేలనో
బాలగోపాలకః పాతు మాం సర్వదా॥

ధేనుకాసురుని సంహరించినవాడు, ద్వేషించువారిని నాశనం చేయువాడు, 'కేశి' అను రాక్షసుని, కంసుని చంపిన వాడు, వేణుగానం చేయువాడు, పూతనను అంతమొందించినవాడు, కాళీయుని మర్ధించి యమునా నదిని ఆనందింప జేసినవాడు అగు బాలగోపాలుడు నన్ను ఎల్లప్పుడూ రక్షించుగాక.

07. విద్యు దుద్యోతవత్ ప్రస్ఫుర ద్వాసనం
ప్రావృడం భోదవత్ ప్రోల్లస ద్విగ్రహం।
వన్యయా మాలయా శోభితో రస్థలం
లోహితాంఘ్రి ద్వయం వారిజాక్షం భజే॥

మెరుపువలే మెరయుచున్న వస్త్రములు ధరించినవాడు, వర్షాకాలపు మేఘం వలే అందమైన శరీరం కలవాడు, తులసిమాలతో అలంకరించబడిన వక్షస్థలం కలవాడు, ఎర్రని పాదములు కలవాడు, పద్మనేత్రుడు అగు దేవుని సేవించుచున్నాను.

08. కుంచితైః కుంతలైః భ్రాజమా నాననం
రత్నమౌళిం లసత్ కుండలం గండయోః।
హార కేయూరకం కంకణ ప్రోజ్జ్వలం
కింకిణీ మంజులం శ్యామలం తం భజే॥

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

వంకరలు తిరిగిన జుట్టుతో అందమైన ముఖము కలవాడు, సుందరమైన శిరస్సు కలవాడు, చెంపలపై ప్రకాశించు కుండలములు కలవాడు, హారములు, కేయూరములు కంకణములు, గజ్జెలు ధరించివాడు, నల్లనివాడు అగు జగన్నాథుని సేవించుచున్నాను.

09. అచ్యుతస్యాష్టకం యః పఠే దిష్టదం
ప్రేమతః ప్రత్యహం పూరుష స్సస్పృహం
వృత్తతః సుందరం వేద్య(కర్తృ) విశ్వంభరం
తస్య వస్యోహరిర్ జాయతే సత్వరమ్।

ఇష్టములను తీర్చునది, మంచి వృత్తము నందు (స్రగ్విణీ) రచించబడినది, పరమాత్ముని తెలియ జేయునది అగు ఈ అచ్యుతాష్టకమును ఎవరైతే భక్తితో ప్రతిదినము పఠించునో వారికి వెంటనే హరి ప్రసన్నుడగును.

// శ్రీ శంకరాచార్య విరచిత **అచ్యుతాష్టకమ్** సంపూర్ణమ్ //

- - - = - - -

ఏక శ్లోకీ భాగవతమ్

అథౌ దేవకిదేవి గర్భజననం గోపీ గృహేవర్ధనం
మాయాపూతన జీవితాపహరణం గోవర్ధనోద్ధారణమ్।
కంసచ్ఛేదన కౌరవాది హననం కుంతి సుతాపాలనం
హ్యేతద్భాగవతం పురాణకథితం శ్రీకృష్ణ లీలామృతమ్॥

- - - = - - -

Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

